ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 11-04-2026 పేజీలు : 16

## తెలంగాణలో కీలక మార్పులు?



గడ్డం ప్రసాద్ కుమార్‌కు హోం మంత్రి పదవి వరించనున్నదా!

5 పేజీలో...

# జీడిమెట్లలో కెమికల్ సెగ

**-అక్రమ గోదాముల అరాచకం.. భయంతో వణికిన జనం!**

**-ఎస్‌వీ సొసైటీలో ఎగిసిపడ్డ మంటలు.. మూడు పరిశ్రమలు దగ్ధం, కోట్లలో ఆస్తి నష్టం.. ప్రాణనష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు**

జీడిమెట్ల, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల పారిశ్రామిక వాడలో మరోసారి అగ్నిప్రమాదం జలప్రళయాన్ని తలపించేలా విరుచుకుపడింది. అక్రమంగా నిర్వహిస్తున్న కెమికల్ గోదాముల పుణ్యమా అని గురువారం ఉదయం ఐడిఏ జీడిమెట్ల పరిధిలోని ఎస్‌వీ సొసైటీ ప్రాంతం నిప్పుల కొలిమిని తలపించింది. భద్రతా నిబంధనలను తుంగలో తొక్కి నివాస ప్రాంతాల మధ్య వెలుస్తున్న కెమికల్ నిల్వ కేంద్రాల వల్ల సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయి.

**క్షణాల్లో వ్యాపించిన మంటలు.. దట్టమైన పొగతో అల్లాడిన ప్రాంతం**

ఉదయం 7 గంటల సమయంలో ఒక కెమికల్ గోదాములో మొదలైన



6 పేజీలో...

## ఏప్రిల్ 14 బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు సభ



ఏప్రిల్ 14 బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు సభ గోడ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఐటీ పరిశ్రమల శాఖ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు తెలంగాణ విద్యార్థి ఉద్యమ రథసారధి డాక్టర్ పిడమర్తి రవన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఈ కార్యక్రమంలో ఇల్లందు రమేష్ మహనీయుల ఉత్సవ ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్ వీణ రహీం తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్ అక్బర్ పాల్గొన్నారు

## దివ్యాంగులకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అండ...

**ఎమ్మెల్యే సత్యనారాయణ...**

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 10) దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు ఉన్నమని మానకొండూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కస్తూరిబాయి మహిళా ప్రాంగణంలో వికలాంగులకు ట్రై సైకిళ్లను ప్రభుత్వం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, వికలాంగులకు ట్రై సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావుని కలిసిన శాంతినగర్ నూతన సీఐ శంకర్



అలంపూర్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ సర్కిల్ కార్యాలయానికి నూతనంగా నియమితులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఇవాళ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలను స్వీకరించారు.

## ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్‌ని కలిసిన శాంతి నగర్ కొత్త సి.ఐ. శంకర్

అలంపూర్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమితులు అయిన శంకర్ శుక్రవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే



ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్. ఏ .సంపత్ కుమార్ ని హైదరాబాదులోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే ను అందజేయడం జరిగింది .

## రేషన్ బియ్యం పట్టివేత

కొడిమ్యాల, ఏప్రిల్ 10,(విజన్ ఆంధ్ర ) కోడిమ్యాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో పిడిఎస్ 3.20 క్వింటాళ్ల 20 కిలోల బియ్యం శ్రీ వాన రాసి శ్రీనివాస్ అనే వ్యక్తి కొనుగోలు చేసి ఆటోలో తరలిస్తుండగా =× రాజారామ్ అడ్డగించి ఇట్టి బియ్యాన్ని గ్రామస్తుల సమక్షంలో సీజ్ చేసి రేషన్ షాప్ నెంబర్ 5 పి దేవమ్మ డీలర్ గారి షాపులో నిలువ ఉంచనైనది

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి:

**కూన శ్రీనివాస్ గౌడ్**

**- రూ. 4.50 లక్షల విలువైన ఎల్‌ఓసీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**- నిరుపేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు**

16 పేజీలో...

# మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎప్పుడు ఇస్తారు



- హుస్నాబాద్ బిజెపి రూరల్ అధ్యక్షులు భూక్యా సంపత్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో యాసంగి రైతు భరోసా మరియు మొంథా తుఫాన్ నష్టపరిహార చెక్కులు ఇంతవరకు దిక్కేలేదని ప్రభుత్వం ఎప్పుడిస్తుందో చెప్పాలని వెంటనే రైతులకు ఇవ్వాలని హుస్నాబాద్ రూరల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు భూక్య సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఖరీఫ్ రబీ సన్న రకాల బోనస్ ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందన్నారు. యాసంగి నాట్లు పూర్తవుతున్న ఇప్పటివరకు రైతు భరోసా సంబంధించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని,ఖరీఫ్ సీజన్లో అకాల వర్షాలకు పత్తి మక్కా వరి పంటలకు సంబంధించి రైతులకు మొంథా తుఫాన్ తో అసలు పెట్టుబడి కూడా రాకుండా పోయిందన్నారు.క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి సంబంధిత రైతుల పాసుపుస్తకం బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని మళ్లీ రబి సీజన్ వచ్చినా నష్టపరిహారం చెక్కుల జాడే లేదన్నారు.మరియు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని గత ఖరీఫ్ రవి సీజన్లో సంబంధించి ఇప్పటివరకు బోనస్ డబ్బులు జమ కాలేదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# లెనిన్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-స్తంభాలు లేక విద్యుత్ కష్టాలు.. గుంతల రోడ్లతో ప్రాణాపాయంలి

- ప్రజల పక్షాన పోరాడుతాం: సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ హెచ్చరిక



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రోడమేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ (బ్లాక్ 16, 18)లో నెలకొన్న దీర్ఘకాలిక ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ డిమాండ్ చేశారు. స్థానిక బస్తీ నాయకులు సాయిలు, ధౌర్యా నాయక్ ల విన్నపం మేరకు శుక్రవారం ఆయన బస్తీలో పర్యటించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

అంధకారంలో బస్తీ.. అధికారుల నిర్లక్ష్యం

ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. లెనిన్ నగర్ లో కరెంటు స్తంభాలు దూరంగా ఉండటం వల్ల విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతోందని, దీనివల్ల ప్రజలు నిత్యం అంధకారంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా, నేటికీ పరిస్థితిలో మార్పు రాలేదని మండిపడ్డారు.

మృత్యుపాశాలుగా మారిన గుంతల రోడ్లు

బస్తీలోని రహదారుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. రోడ్లపై వెలిసిన భారీ గుంతల వల్ల రాత్రి వేళల్లో వాహనదారులు కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారని, అధికారులు మొద్దునిద్ర వీడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. బస్తీ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నాయకత్వంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ పర్యటనలో సీపీఐ స్థానిక నాయకులు సాయిలు, తోర్యా నాయక్, మూర్తి, మల్లారెడ్డి, సుమన్, దంజి, భాగ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు గోల్డెన్ ఛాన్స్..!

## - మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13 న జాబ్ మేళా

మర్పల్లి, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర): ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు అద్భుతమైన ఉద్యోగావకాశం అందుబాటులోకి వచ్చింద నీ మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది తెలిపారు. ఈనెల ఏప్రిల్ 13వ తేదీన మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్టిటి ప్రోగ్రామ్ కింద "చదువుతూ సంపాదించండి" అనే వినూత్న అవకాశాన్ని ఎం ఎస్ ఎన్ ఫార్మాసిటికల్స్, రుద్రారం సంగారెడ్డి యాజమాన్యం కల్పిస్తున్నార నీ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు ఫార్మాస్యూటికల్ కంపెనీలలో పని చేస్తూ, అదే సమయంలో ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం పొందడం జరుగుతుందని ఎంపికైన వారికి మొదటి రోజు నుంచే జీతం కూడా అందుతుందన్నారు.

అర్హతలు: ఫీజ, దీజూజ, మీజ గ్రూపులతో 2024, 2025, 2026 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల వయస్సు 17 నుండి 21 సంవత్సరాల మధ్య ఉండాలి.

జీతం: సంవత్సరానికి రూ.1,80,000 వేతనం ఇవ్వబడుతుంది. అదనంగా ఉచిత డీ.ఫాషి చదువు, వసతి, భోజనం, రవాణా, మెడికల్ ఇన్సూరెన్స్ సదుపాయాలు అందిస్తారు. ప్రతి సంవత్సరం వేతనంలో పెరుగుదల ఉంటుంది.

ఎంపిక విధానం: అభ్యర్థులు రెండు దశల ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడతారు. ఎంపికైన వారికి వెంటనే ఉద్యోగ అవకాశం కల్పిస్తారు.

అవసరమైన పత్రాలు: పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫాజ మరియు ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ తీసుకురావాలి.

ఇంటర్వ్యూ వివరాలు: ఏప్రిల్ 13, 2026 సోమవారం ఉదయం 10 గంటలకు మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి.

ఈ అవకాశంతో విద్యార్థులు చిన్న వయసులోనే ఉద్యోగం పొందడంతో పాటు ఉన్నత విద్యను కూడా కొనసాగించగలరని నిర్వాహకులు తెలిపారు.

# డా. రాజుకు సిపిఐ నాయకుల ఘన నివాళి

బెల్లంపల్లి ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురజాల గ్రామానికి చెందిన మాజీ కామ్రేడ్ డాక్టర్ రాజు గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో సిపిఐ నాయకులు పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, శాఖ కార్యదర్శి గుమాస గంగారం, మెరుగు పోచం, జూపాక సురేందర్, మాజీ సర్పంచ్ దూగుట తిరుపతి, కలాలి భూమేశ్వర్, అనుదీప్, భోగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీ గర్భిణుల దుర్భర జీవితం మారేదెన్నడు



గాలిలో దీపంలా నిండు గర్భిణీల ప్రాణాలు.. చింతకుంట ఆదివాసీ గిరిజనుల కష్టాలు తీరేదెన్నడు

అంబులెన్స్ చేరుకోవటానికి రోడ్డు సదుపాయం లేక.. మంచాన్ని డోలిగా మార్చి గర్భిణిని హాస్పిటల్ కు తరలించాల్సిన పరిస్థితి...

-అధికారుల నిర్లక్ష్యం నిండు గర్భిణుల పాలిట శాపంగా మారిందా....?

కేవలం ఓట్ల సమయంలోనే గిరిజన గ్రామాలు గుర్తుకొస్తాయా...?

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ) భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయానికి కేవలం 7 కిలోమీటర్ల దూరంలోనే గిరిజన గ్రామాలు ఉన్నాయి అభివృద్ధికి ఆమడ దూరం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతెపట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆదివాసీ గ్రామమైన చింతకుంట గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేక నిండు గర్భిణీ అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.. .చింతకుంట గ్రామానికి చెందిన మిడవి నాగేష్ భార్య మడవి సావిత్రిలి ఏడు నెలల గర్భిణిగా ఉండి ఆమె ఆరోగ్యం ఆందోళనకరంగా మారడంతో అంబులెన్స్ కు కాల్ చేసి హాస్పటల్ కి తీసుకు వెళదామని ప్రయత్నం చేస్తే అంబులెన్స్ రావటానికి దారి లేక మంచాన్ని డోలీగా కట్టి అర్ధరాత్రి సమయంలో సుమారు రెండు కిలోమీటర్లు ఆ డోలిని మోసుకొని వచ్చి గర్భిణి ని అంబులెన్స్ లో ఎక్కించాల్సిన పరిస్థితి..

అదే గ్రామంలో నిండు గర్భిణీలు సమయానికి వైద్య సదుపాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి...కనీసం గ్రావెల్ రోడ్డు సదుపాయం ఉండి ఉంటే అంబులెన్స్ చేరుకొని ఎంతో మంది గర్భిణులకు ప్రాణాపాయం తప్పేది.

కేవలం గిరిజన గ్రామాలు ఓట్ల సమయంలోనే గుర్తుకు వస్తాయా ఓట్ల సమయంలో హడావుడి చేసి మీ గ్రామాలకు అన్నీ మౌలిక వసతులు కల్పిస్తామని హామీలు ఇస్తారు ఓట్లు అయిపోయిన తర్వాత మళ్లీ కన్నెత్తి మా గిరిజన గ్రామాల వైపు నాయకులు చూడరని వాపోతున్న గిరిజన గ్రామాల ప్రజలు.

గిరిజనుల గ్రామాలు అభివృద్ధికై ఉద్యోగాలు చేస్తున్న అధికారులారా ఒక్కసారి కన్నులెత్తి చూడండి మా గ్రామాల వైపు,భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజన బిడ్డలు.

చింతకుంట గ్రామానికి శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీకి అనుసంధానంగా ఉండే సుమారు 650 మీటర్ల గ్రావెల్ రోడ్డు విషయాన్ని ఇప్పటికే ఐటిడిఏ అధికారుల దృష్టికి స్థానిక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ తీసుకువెళ్లి వినతి పత్రం కూడా అందజేశారు. కానీ అధికారులలో చలనం లేక రోడ్డు పని నిలిచిపోయింది.

ఈ రెండు ఆదివాసి గిరిజన గ్రామాలలోని గర్భిణులు మరియు చిన్న పిల్లలు అత్యవసర వైద్య సదుపాయం అవసరమైనప్పుడు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అటవీ మార్గము గుండా ఇలాంటి డోలీలను మోసుకుంటూ హాస్పిటల్ కి పరుగులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సమయానికి ఏడు నెలల గర్భిణి మడివి సావిత్రి కి వైద్యం అందకపోతే ఆమె పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్న గిరిజన గ్రామస్తులు.?

ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి కనీస మౌలిక వసతులలో భాగమైన గ్రావెల్ రోడ్డును ఈ చింతకుంట గ్రామానికి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ఆదివాసి గిరిజనులు వేడుకుంటున్నారు.

# నిజాంపూర్ (కె)పాఠశాలలో నీటి పొదుపు పాఠాలు



సదాశివపేట: విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలం లోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్వర్యం లో నీటి పొదుపు,ఇంకుడు గుంతలు, నీరు ఉండే ప్రదేశాలు మొదలగు అంశాలను విద్యార్థులకు వివరించడం మరియు చూపించడం జరిగింది.ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని వివిధ కాలాలలో నీటి లభ్యత ఎలా ఉంటుంది,నీటి వనరులను ఎలా వాడుకోవాలి,నీటిని పొదుపుగా ఎందుకు వాడుకోవాలి,నీటిని ఎలా నిల్వ చేయాలి ఎలా పొదుపు చేయాలి మొదలగు అంశాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవనీత, సునీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు....

# తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 10) : తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల ప్రధాన కార్యదర్శిగా దామెర అశోక్ కుమార్ తో పాటు మరి కొంతమందిని నియామకం చేసినట్లు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఆరెపల్లి ఓదెలు అధ్యక్షతన నిర్వహించి, మండల ప్రధాన కార్యదర్శిగా దామెర అశోక్ కుమార్, కార్యదర్శిగా మేరుగు సురేష్ , సంయుక్త కార్యదర్శి కొయ్యడ రాకేష్,మండల కోశాధికారి దాసారపు కళ్యాణ్ ప్రచార కార్యదర్శి కనకం కుమార్, నియామకము చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు రవి తెలిపారు ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఓదెలు, ఉపాధ్యక్షులు దండు సమ్మయ్య, జిల్లా కార్యదర్శి దేవునూరి కిష్టయ్య, సీనియర్ నాయకులు కొయ్యడ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు వరం



బాన్సువాడ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర). నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు వరమని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద బాన్సువాడ నియోజక వర్గంలోని 182 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల కు రూ 54,34,000, ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. అనంతరం ప్రభుత్వం తరపున అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన పోచారం. మండలా ల వారిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల వివరాలు. బాన్సువాడ గ్రామీణ మండలం 33 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 8,86,500, బాన్సువాడ మున్సిపాలిటీ 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల కు రూ 4,35,000, బీర్కూర్ మండలం 17 సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 4,57,000, నసురుల్లాబాద్ మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 3,05,000, మొస్రా మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 2,66,000, చందూర్ మండలం 18 మంది లబ్ధిదారులకు రూ 4,93,500, వర్ని మండలం 23 మంది లబ్ధిదారులకు రూ 6,56,500, రుద్రూర్ మండలం 13 మంది లబ్ధిదారులకు రూ 4,32,000, కోటగిరి మండలం 22 మంది లబ్ధిదారులకు రూ 5,97,000, పోతంగల్ మండలం 18 మంది లబ్ధిదారులకు రూ 7,93,000, ఇతరులు నలుగురు లబ్ధిదారులకు రూ 1,12,500, మొత్తం నియోజక వర్గం లో 182 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 54,34,000. ఈ కార్యక్రమం లో ఆయా మండలాలు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన నెన్నెల్ సర్పంచ్

## సర్పంచ్ చొరవతో వృద్ధురాలికి మెరుగైన వైద్యం

బెల్లంపల్లి, ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : మానవతా దృక్పథంతో నెన్నెల్ గ్రామ సర్పంచ్ ఎండి ఇబ్రహీం ఓ వృద్ధ మహిళకు తక్షణ సహాయం అందించారు. గ్రామంలోని టీ రోడ్ గ్రాడ్ వద్ద గత 20 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలి విషయం తెలిసిన వెంటనే స్పందించారు. ఆమెకు స్థానిక వైద్యుడు నరేష్ ద్వారా ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం పోలీసు శాఖ ఇన్చార్జి ఉప పరిశీలకుడు ఆలీ గారి దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ సిబ్బంది సహకారంతో మెరుగైన వైద్యం కోసం వృద్ధురాలిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి ఇబ్రహీం, ఉప పరిశీలకుడు ఆలీ, కానిస్టేబుల్ ప్రసాద్, వార్డు సభ్యుడు భాస్కర్, కృష్ణస్వామి, తాజ్, శ్రీశైలం, శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 10( విజన్ ఆంధ్ర): రైతులు పండించిన పంటను మద్దతు ధరకే విక్రయించుకునేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పలు ప్రాంతాల్లో ప్రారంభించారు. మండలంలోని అనంతారం (పి.ఏ.సి.ఎస్ నారాయణగూడెం హెడ్ క్వార్టర్), పెన్‌పహాడ్ (పి.ఏ.సి.ఎస్ చీదేళ్ల హెడ్ క్వార్టర్) లతో పాటు సింగిరెడ్డిపాలెం, మహమ్మదాపురం ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్,తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి కలిసి ఈ కేంద్రాలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి,అనంతరం గ్రామ సర్పంచ్ మామిడి శ్రీనివాస్, సింగారెడ్డి పాలెం సర్పంచ్ ఒగ్గు కిరణ్, మహమ్మదాపురం సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ఉట్కూరి మంజుల,ఏపిఎం అంజయ్య, ఏవో అనిల్ కుమార్, సీసీ పద్మ, సీసీ వెంకన్న, పి.ఎ.సి.ఎస్ నారాయణగూడ చైర్మన్ ఆనంద్, షేక్ జాన్ మియా, పి.ఎ.సి.ఎస్ సెక్రటరీ ఆలకుంట్ల సైదులు, సోమ్లా నాయక్, సంఘ సిబ్బంది వీరారెడ్డి, రవీందర్, సైదులు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, షేక్ అఖిల్, సోమయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు రాయి శైలజ, నీరజ, వివో ఏ పేర్ల గీతారాణి, కొండేటి విజయ, ఏఈఓలు, మహేష్, రాజు, లింగయ్య, వెంకన్న, సైదులు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జన జాతరను జయప్రదం చేయండి...

## ....కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను......

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్10(విజన్ ఆంధ్ర); ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే -- అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు.స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం పూలే--అంబేద్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి,మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.కులం,మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు.స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికి దళితులపైన హత్యలు,అత్యాచారాలు సాంఘిక బహిష్కరణలు దాడులు కొనసాగుతున్నాయని,దళితవాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉ



న్నాయని,దళిత కాలనీలలో కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం దళితులకు కేటాయించిన బడ్జెట్ ను దళితుల అభివృద్ధి కొరకు ఖర్చు పెట్టకుండా దళితులకు అవసరం లేనటువంటి రంగాలకు ఖర్చు పెడుతున్నారని అన్నారు.దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని,జస్టిస్ పున్నయ్య కమిషన్,ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు,స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు.ఇంకా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన దళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి,దాడుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి.సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేసి,హాస్టల్లకు పక్కా భవనాలు నిర్మించాలి.ఈసమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు.పూలే--అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆట--పాట--మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు కారంపూడి ధనమ్మ,కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున,దోరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్,కెవిపిఎస్ మండల అధ్యక్షులు కొమ్ము జీవన్,వర్షిత్,పొదిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మీ అంతర్గత రాజకీయాలకు ...దివ్యాంగులే బలి కావాలా?

## -40 రోజుల్లో ఇస్తామన్న ఉప పరికరాలు... 14 నెలలు గడిచినా ఎందుకు పంపిణీ లేదు ?

## -బీజేపీ నేతల హామీలు గాలిలోనే... దివ్యాంగులకు ఉప పరికరాలు ఎక్కడ ?

## -ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి



షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 10: దివ్యాంగులకు ఉప పరికరాల పంపిణీ విషయంలో చోటుచేసుకున్న జాప్యం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. "40 రోజుల్లో అందిస్తాం" అన్న బిజెపి నాయకుల హామీ... 14 నెలలు గడిచినా అమలుకాలేదనే రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయం వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి మండిపడ్డారు.

**ఎలా మొదలైంది ఈ ప్రక్రియ?**

కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే అలింకో సంస్థ సహకారంతో, షాద్ నగర్ పట్టణంలోని సాయిరాజా కన్వెన్షన్ హాల్లో జూన్ 10 2025 లో ప్రత్యేక శిబిరం నిర్వహించారు.నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 150 మందికి పైగా అర్హులైన దివ్యాంగుల వివరాలను సేకరించి, ఆన్లైన్లో నమోదు చేశారు.ఆ కార్యక్రమానికి స్థానిక ,రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు హాజరై...అర్హులైన ప్రతి దివ్యాంగుడికి 40 రోజుల్లో ఉప పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**-40 రోజుల్లో ఇస్తామన్న ఉప పరికరాలు... 14 నెలలు గడిచినా ఎందుకు పంపిణీ లేదు?**

అయితే వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది.దాదాపు 14 నెలలు గడిచినా ఇప్పటికీ ఉప పరికరాల పంపిణీ జరగకపోవడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆనాడు ఇచ్చిన హామీలు మాటల్లోనే మిగిలిపోయాయి.మా హక్కులు నాయకుల అంతర్గత విభేదాల్లో చిక్కుకున్నాయా? అని ప్రశ్నించారు.

**-ఇతర నియోజకవర్గాల్లో ఎలా సాధ్యం**

జడ్చర్ల, మహబూబ్నగర్ నియోజకవర్గాల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అక్కడ ఆన్లైన్ దరఖాస్తుల తర్వాత కేవలం 40 రోజుల్లోనే దాదాపు 800 మందికి పైగా ఉప పరికరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో జరిగిందని గుర్తుచేశారు.

**-ఇక్కడ ఎందుకు సాధ్యం కావడం లేదు.?**

స్థానిక నాయకుల మధ్య సమన్వయం లోపం, పేరుప్రఖ్యాతల కోసం రాజకీయ పోటీలు దివ్యాంగుల సంక్షేమంపై ప్రభావం చూపుతున్నాయని తెలుస్తోంది.ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల అర్హులైన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి వెంటనే ఉప పరికరాల పంపిణీ చేపట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేసింది. లేనిపక్షంలో తమ హక్కుల కోసం బహిరంగంగా ధర్నా చేపడతామని హెచ్చరించింది.దివ్యాంగుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమం...నాయకత్వ లోపం వల్ల ఆలస్యమవుతుందా? లేక రాజకీయ లెక్కల మధ్య అసలు లక్ష్యం మరిచిపోయిందా? జవాబు కోసం... దివ్యాంగులు ఇంకా ఎదురుచూస్తున్నారు.

# ఉచిత మెగా ఆయుర్వేద శిబిరం విజయవంతం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 10( విజన్ ఆంధ్ర ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సందడి నెలకొంది. ఏప్రిల్ 10వ తేదీని 'ఆయుష్ దినం'గా ప్రకటించిన నేపథ్యంలో, చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వగ్గు రవి ప్రారంభించి మాట్లాడుతూ, పురాతనమైన ఆయుర్వేద వైద్య విధానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వైద్య సేవలను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి తన్నీరు రామప్రసాద్ రోగులను పరీక్షించి, వ్యాధి నిరోధక శక్తిని పెంచే చిట్కాలను వివరించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. యోగా బోధకుడు సుదర్శన్ నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యతను వివరించగా, ఫార్మసిస్ట్ షాజహాన్, వైద్య సిబ్బంది మమత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి కూలీల సంఖ్యను మరింత పెంచాలి

## – పతీ రోజు 12 వేల వరకు ఉపాధి పనులకు హాజరు

## -జిల్లా వ్యాప్తంగా 114 కేంద్రాల ఏర్పాట్లు చర్యలు. -ఇప్పటికే జిల్లాలో 85 కేంద్రాలను ప్రారంభించాం...

## -డీఆర్డీవో కొండపల్లి శ్రీరామ్



నేలకొండపల్లి, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో ఉపాధి హామీ పథకం పనుల కూలీల సంఖ్యను మరింత పెంచాలని డీఆర్డీవో కొండపల్లి శ్రీరామ్ సూచించారు. మండలంలోని చెరువు మాధారం లో శుక్రవారం పర్యటించారు. తొలుత స్థానిక నర్సరీని సందర్శించారు. మొక్కల సంరక్షణ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. కూలీలతో ముచ్చటించారు. పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మస్టర్ ను తనిఖీ చేశారు. కూలీలకు స్వయంగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో ప్రతీ రోజు 12 వేల మంది వరకు కూలీలు పనులను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంకా కూలీల సంఖ్య ను పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత వలన ఉదయం 6.30 గంటలకు ప్రారంభించాలని సూచించారు. పని ప్రారంభించిన నాలుగు గంటల తరువాత రెండో ఫోటో తీయాలని సూచించారు. పథకం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. కూలీలు ఎండ దెబ్బ తగలకుండా నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఐకేపీ ఆధ్వర్యంలో మొత్తం 115 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 85 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన కేంద్రాలు రెండు రోజులలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యల్లయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ గా జి. బక్కయ్య బాధ్యతలు స్వీకరణ



జన్నారం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : నూతన తహ సీల్దార్ గా జి. బక్కయ్య బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల నూతన త హసీల్దార్ గా జి. బక్కయ్యను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బా ధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికి ఆ యనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, ఆర్ఐ లు గంగరాజు, బానుచందర్, పోనకల్ జిపిఓ లు జ్యో తి, సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పశువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలి

## - మునగాల సీఐ రామకృష్ణారెడ్డి



మునగాల ఏప్రిల్10 (విజన్ ఆంధ్ర) వేసవి కాలంలో పశువుల సంరక్షణతో పాటు రహదారి భద్రతపై కూడా పశు యజమానులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతపై జిల్లా ఎస్పీ. నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పశు యజమానులకు జాతీయ రహదారిపై పశువుల రావడంతో జరిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, ప్రమాదాల నివారణకు పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు వేసి మునగాల పోలీస్ లు వినూత్న ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా సీఐ. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులపై పశువులు తిరగకుండా చూసుకోవడం అత్యంత అవసరమని, రాత్రి సమయంలో రహదారులపై సంచరించే పశువుల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున, ప్రయాణికుల ప్రాణాలతో పాటు, పశు యజమానులకు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. కావునా పశువులు రోడ్లపైకి రాకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గేదెల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అమర్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రేడియం స్టిక్కర్ల ద్వారా వాహనదారులు దూరం నుంచే పశువులను గుర్తించి ప్రమాదాలను నివారించగలరని చెప్పారు. అలాగే పశువులను ఎప్పటికప్పుడు కట్టేసి ఉంచడం, రోడ్లపైకి రానీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పశువుల యజమానుల బాధ్యతతో పాటు ప్రజల సహకారం కూడా అవసరమని, అందరూ కలిసి రహదారి ప్రమాదాలను తగ్గించడానికి కృషి చేయాలని సీఐ రామకృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డాక్టర్ భాస్కర్, వెటర్నరీ సిబ్బంది, పోలీసు సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు..

# తెలంగాణలో కీలక మార్పులు?

మర్పల్లి, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపట్టే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మంత్రివర్గ విస్తరణతో పాటు ప్రస్తుత మంత్రుల శాఖల మార్పులు, కొత్తవారికి అవకాశం కల్పించే దిశగా అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మే నెలలోనే ఈ మార్పులు జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ పరిణామాల్లో భాగంగానే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా కొనసాగుతున్న గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాష్ట్ర హోం మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై పార్టీ వర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్‌గా ఉన్నత స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌కు హోం మంత్రి పదవి వస్తే, జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మర్పల్లి మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హోం మంత్రి పదవిలో ఆయన సమర్థంగా పని చేసి రాష్ట్రానికి, ముఖ్యంగా తమ నియోజకవర్గానికి మరింత ప్రాధాన్యత తీసుకురాగలరని సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా డిసిసి. జనరల్ సెక్రటరీగా సంకాపురం రాముడు

### -ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అలంపూర్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగుళాంబ గద్వాల జిల్లా డిసిసి. జనరల్ సెక్రటరీ గా సంకాపురం రాముడు నియమితులైన సందర్భంగా ఐజ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, కౌన్సెలర్స్ ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, సులోచనమ్మ చిన్నికృష్ణ, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ, గిత్తల దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ, దేవేంద్ర, సుందరాజ్ ,రఘు గౌడ్, మాల మల్లికార్జున్, ఏక్లాస్ పురం నరసింహ, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు,తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నూతన ఎమ్మార్వో స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



గజ్వేల్, 10 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో స్వామిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసిన నాయకులు, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గజ్వేల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన ఎమ్మార్వోను కోరారు. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో. ఎమ్మార్వో,ఎంఈఓ,ఎస్సై

అలంపూర్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం13 నుంచి 18 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా 99 రోజుల ప్రణాళిక భాగంగా రోడ్ సేఫ్టీ వారోత్సవాలు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్. ఎంపీడీవో. ఎమ్మార్వో, ఎంఈఓ. ఎస్సై, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అలాగే 13వ తారీకు రోజున గ్రామసభ 14వ తారీఖు రోజున అంబేద్కర్ జయంతి అలాగే రోడ్ సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేయబడునని తెలియజేశారు.



# జీడిమెట్ల డివిజన్‌లో ముగిసిన 'బీజేపీ శిక్షణ తరగతులు'

### శిక్షణతోనే కార్యకర్తలు నాయకులుగా ఎదుగుతారు: జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి



జీడిమెట్ల, ఏప్రిల్ 10: (విజన్ ఆంధ్ర); భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు, జీడిమెట్ల డివిజన్‌లో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్" 24 గంటల శిక్షణ తరగతులు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి పాల్గొన్నారు. శిక్షణ తరగతుల ముఖ్యాంశాలు: రెండు రోజుల పాటు (24 గంటలు) జరిగిన ఈ శిక్షణలో కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, సేవా కార్యక్రమాలపై లోతైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో ఎలా మమేకం కావాలి, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశాలపై దిశానిర్దేశం చేశారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 'ఏకాత్మ మానవతావాదం' ప్రాముఖ్యతను వివరించారు. "క్రమశిక్షణతో కూడిన శిక్షణే బీజేపీ కార్యకర్తను ఒక శక్తివంతమైన నాయకుడిగా మారుస్తుంది. దేశ ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే తత్వం మన పార్టీ సొంతం." అని చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. 24 గంటల పాటు సాగిన ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ భరత్ సింహా రెడ్డి, జోగిని రాజు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

### =అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-10(విజన్ ఆంధ్ర) వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల నేపథ్యంలో కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్ డి. వేణు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండ తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం మంచి పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రాకూడదని హెచ్చరించారు. చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి ప్రకాష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వెళ్తున్న అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిన మైనర్ బాలిక

### అదృశ్యం -- మిస్టరీగా మారిన ఉదంతం

గద్వాల ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మైనర్ బాలిక అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. స్థానిక ఇండో ఇంగ్లీష్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న రుత్విక అనే విద్యార్థిని పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటికి తిరిగి రాకపోవడంతో మైనర్ బాలిక తల్లి కృష్ణవేణి, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దీంతో బాలిక కోసం గాలించగా.. ఎక్కడ ఆచూకి దొరకలేదు. దీంతో గద్వాల టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా గద్వాల పట్టణ పోలీసులు గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. కర్నూలు నుంచి వచ్చిన ఒక గుర్తుతెలియని మహిళతో కలిసి బాలిక గద్వాల బస్టాండ్ నుండి హైదరాబాద్ బస్సు ఎక్కినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల వేగవంతమైన దర్యాప్తులో భాగంగా హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండ్ వద్ద సీసీ టీవీ కెమెరాలను తనిఖీ చేయగా, సదరు మహిళతో కలిసి బాలిక బస్సు దిగి వెళ్తున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. మైనర్ బాలికను తీసుకెళ్లిన ఆ మహిళ ఎవరు, వారిద్దరూ ఎక్కడికి వెళ్లారు,అనే కోణంలో పోలీసులు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు. మైనర్ బాలికతో పాటు ఉన్న గుర్తు తెలియని మహిళను గుర్తు పడితే గద్వాల టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

అచ్చంపేట ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర అమరవీరుల స్తూపం పెద్ద రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని అన్నారు రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆటో యూనియన్ సభ్యులు ఐక్యమత్యతో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ శైలజ రెడ్డి కౌన్సిలర్ గౌరీ శంకర్ టౌన్ అధ్యక్షులు ఖాదర్ బాషా లక్ష్మణ్ వెంకటరమణ కాజమియ్య ముస్తాక్ వెంకటేష్ ఉస్మాన్ వెంకటేష్ శ్రీనివాసచారి జాంగిర్ చందు హరి సింగ్ లక్ష్మయ్య అక్బర్ చందు అశోక్ కాజా శివ అక్బర్ బురాన్ అఖిల్ షబ్బీర్ మీడియా ఇన్చార్జి అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ఏప్రిల్10 (విజన్ ఆంధ్ర) వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలో నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు బీపీ, షుగర్ మరియు ఇతర వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని, పేద ప్రజలు ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేట్ హాస్పిటల్ కు వెల్లి వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని. ప్రైవేట్ హాస్పటల్ కు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యాన్ని ఉచితంగా పొందాలని సూచించారు.గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ వైద్యశాలలో అనుభవజ్ఞులైన డాక్టర్లు అన్ని సదుపాయాలు ఉన్నాయని కావున ప్రతి



ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా షుగర్ బిపి వివిధ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పచ్చిపాల అశ్విని, రేవూరి కళ్యాణి బాబు, కేసగాని కామేశ్వరి, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతిన్ కు మైనారిటీ సోదరుల సన్మానం



నకిరేకల్ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర ):మైనారిటీ అధ్యక్షులు మతీన్ కు చిరు సన్మాన కార్యక్రమం చేసిన నకిరేకల్ పట్టణం లోని ఎస్ ఎల్ బి సి కాలనీ లో ఉన్న ముహమ్మదీయ మసీదు నందు శాలువ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..మతిన్ మాట్లాడుతూ మీ అందరికి ఎల్ల వేళల అందుబాటులో ఉంటాను అన్నారు. ఇట్టి కార్యక్రమం లో మైనారిటీ నాయకులు మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం...

బోధన్, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) నేడు రెండవ శనివారం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా 33/11 కె.వి. బోధన్ సబ్ స్టేషన్ పరిధి, బోధన్ పట్టణంలోని అన్ని కాలనీలలో మధ్యాహ్నం 03 నుండి 05 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ బోధన్ పట్టణ 1 ఏఈ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:

### తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 10( విజన్ ఆంధ్ర ) : విద్యుత్ శాఖలో గత కొంతకాలంగా ఆర్టిజన్స్ కార్మికులుగా పనిచేస్తున్న వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా విభాగ కార్యాలయాల ముందు కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.ఎన్నికల ముందు పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తామని హామీ ఇచ్చి, ఓట్లు సాధించుకున్నారని, కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీలను అమలు చేయకపోవడం తీవ్రంగా ఖండనీయమన్నారు.



ఎన్నిసార్లు కార్మికులు తమ సమస్యలను వినిపించినా ప్రభుత్వం స్పందించకపోవడం నిర్లక్ష్య ధోరణిగా ఉందన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా విద్యుత్ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్ వ్యవస్థలో కార్మికులు అనేక ఇబ్బందులు పడగా, ఆ పరిస్థితుల నుంచి బయటకు తీసుకుని నేరుగా శాఖ ద్వారా వేతనాలు చెల్లించే విధానాన్ని తీసుకువచ్చినట్లు గుర్తుచేశారు.ఇలాంటి కార్మికులకు వెంటనే శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, వేతన సవరణలు అమలు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు.

## చంద్రవెల్లిలో సహజ వ్యవసాయం శిక్షణ



బెల్లంపల్లి ఏప్రిల్ 10 విజన్ఆంధ్ర : బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో జాతీయ సహజ వ్యవసాయ పథకం కింద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సహజ, సేంద్రియ సాగును ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ పథకం కింద గ్రామాన్ని ఎంపిక చేసి రైతులకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ సహజ వ్యవసాయ పద్ధతులను వివరించారు. తక్కువ వ్యయంతో మంచి పంట దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

అదనపు వ్యవసాయ అధికారి రాజా నరేందర్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం భూమి సారాన్ని కాపాడుతుందని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, కృషి సఖులు అరుణ, భాగ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

# జీడిమెట్లలో కెమికల్ సెగ

మంటలు, నిమిషాల వ్యవధిలోనే పక్కనే ఉన్న స్క్రాప్ యార్డుకు, మరో కెమికల్ యూనిట్‌కు వ్యాపించాయి. మంటల తీవ్రతకు ఆకాశమంతా నల్లటి పొగ మేఘాలు కమ్ముకోవడంతో స్థానికులు ఊపిరి ఆడక, ప్రాణభయంతో ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో మూడు పరిశ్రమలు పూర్తిగా బూడిదయ్యాయి. గోదాము ఎదుట నిలిపి ఉంచిన అశోక్ లేలాండ్ ఆటో, ఒక బైక్ పూర్తిగా కాలిపోగా, రెండు భారీ క్రేన్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

**రంగంలోకి హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్..**

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 6 ఫైర్ ఇంజన్లతో రంగంలోకి దిగారు. మంటల తీవ్రత దృష్ట్యా పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ (చీణ=ఖీ), హైడ్రా (న్ణ=ూా) బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టాయి. గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అదృష్టవశాత్తూ కార్మికులు విధుల్లోకి చేరకముందే ప్రమాదం జరగడంతో పెను ప్రాణనష్టం తప్పింది.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజా గ్రహం**

"ప్రమాదం జరిగినప్పుడే అధికారులు నిద్ర లేస్తారా?" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంపల బస్తీ వంటి ప్రాంతాల్లో అనుమతులు లేకుండా రోడ్ల పక్కనే ప్రమాదకరమైన కెమికల్ డ్రమ్ములను నిల్వ చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండిపడుతున్నారు.

**తప్పు చేస్తే కఠిన చర్యలు: పోలీసులు, ఫైర్ విభాగం**

"అనుమతులు లేకుండా కెమికల్ గోదాములు నడపడం నేరం. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం." – బాల గంగిరెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ

"ఫైర్ సేఫ్టీ లేని గోదాములపై ప్రత్యేక తనిఖీలు చేపడతాం, నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తాం. – శేఖర్ రెడ్డి, అగ్నిమాపక అధికారి

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, నివాస ప్రాంతాల మధ్య ఉన్న ఇటువంటి ప్రమాదకర అక్రమ గోదాములను తక్షణమే తొలగించాలని, పారిశ్రామిక వాడల్లో సమగ్ర భద్రతా ఆడిట్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## చింతగూడ గ్రామంలో ఆధార్ క్యాంపు మరో మూడు రోజులు పెంపు

జన్నారం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : చింత గూడ గ్రామంలో ఆధార్ క్యాంపు మరో మూడు రోజులు పెంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు. జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో ప్ర జల సౌకర్యార్థం నిర్వహించే ఆధార్ క్యాంపుకు ప్ర జల స్పందన ఎక్కువ ఉండటంతో మరో మూడు రోజులు పెంచడం జరుగుతుందని శుక్రవారం రోజు న జిల్లా పోస్టల్ అడిషినల్ సూపర్డెంట్ రామారావు, గ్రామ సర్పంచ్ సూతరి సుమలత వినయ్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, గ్రామ ప్రజ లు పాల్గొన్నారు

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

నకిరేకల్ ఏప్రిల్ 10(ప్రుదయం ప్రతినిధి ):రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును నకిరేకల్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా స్థానిక మైనారిటీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారుడు చెక్కు అందుకున్న అనంతరం ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సంబంధిత నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఏజాస్,రఫీ, జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# చీమలపాడు హెల్త్ సబ్ సెంటర్కు వాటర్ డిస్పెన్సర్ వితరణ

కారేపల్లి,ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడులో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(హెల్త్ సబ్ సెంటర్)కు బాజుమల్లాయిగూడెంకు సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ) పోతుల శ్రీధర్ తన తాతయ్య పోతుల నారాయణ జ్ఞాపకార్థం ఎలక్ట్రిక్ వాటర్ డిస్పెన్సర్ వితరణగా ఇచ్చారు.సిఐ శ్రీధర్ తండ్రి పోతుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సబ్ సెంటర్ సిబ్బందికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ఆసుపత్రులలో రోగులు, సందర్శకులు,సిబ్బందికి సురక్షితమైన త్రాగునీటిని అందించడానికి వాటర్ డిస్పెన్సర్ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో అందజేసినట్లు పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారి అవసరాన్ని బట్టి చల్లని,గోరువెచ్చని,సాధారణ నీటిని అందించే వీలుగా డిస్పెన్సర్ పనిచేస్తుందన్నారు. తాను పుట్టి పెరిగిన స్వగ్రామానికి సామాజిక సేవలో



భాగంగా వైద్య సిబ్బంది సూచన మేరకు డిస్పెన్సర్ వితరణగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బంధం జ్యోతిలక్ష్మి,ఎంఎల్ హెచ్పి కళ్యాణి,ఏఎన్ఎం ఉష, గ్రామస్తులు దుబ్బాక్కుల శేఖర్,పోతుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు అభివృద్ధి అడ్డుకునేందుకే హరీష్ రావు జిల్లాకు వచ్చారు: బోరెల్లి సురేష్

పాలమూరు, ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : గత పది సంవత్సరాల నుంచి నుంచి పాలమూరు జిల్లా అభివృద్ధిలో కుంటపడిందనీ కుంటపడిన అభివృద్ధిని ప్రస్తుత ప్రజాపాలనలో పాలమూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలమూరు అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన వేళ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకులు దక్షిణ తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ ప్రాంతానికి వచ్చే అనేక అవరోధాలు సృష్టిస్తున్నారని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ అన్నారు . కెసిఆర్ అధికారంలో ఉ న్నప్పుడు ఏరోజు దక్షిణ తెలంగాణ ప్రాంతంలో తీవ్రంగా వెనుకబాటుకు గురైన పాలమూరు అభివృద్ధి గురించి ఏ రోజు ఆలోచించలేదని కాళేశ్వరం ప్రాజెక్టు శరవేగంతో పూర్తిచేస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని నాయకులు కేసీఆర్ హరీష్ రావు గారు అని అన్నారు. కేవలం ఉమ్మడి మెదక్ జిల్లా అయినా సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి గురించి మాత్రమే వాళ్లు పని చేశారని పాలమూరు రంగారెడ్డిని పూర్తిగా నిర్లక్ష్యం ఊహిస్తూ పది శాతం పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. అనేక సందర్భాల్లో ఈ జిల్లాకు కేవలం ఓట్ల కోసమే వచ్చిన మాజీ ముఖ్యమంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని నోచుకోలేదని అందుకు ఉదాహరణ కోదేరు పానగల్ మండలాలే కారణమని అన్నారు అధికారం కోల్పోయిన ఆవేదనలో హరీష్ రావు అనేక



ఆరోపణలు పాలమూరు జిల్లా అభివృద్ధి ప్రదాత జూపల్లి కృష్ణారావు గారిని ఉద్దేశించి చేశారని అన్నారు. వనపర్తి పానగల్ కోడేరు మండలాల కోసం రామన్నగట్టు రిజర్వాయర్ గురించి ఏ రోజు హర్షవర్ధన్ రెడ్డి నిరంజన్ రెడ్డి ప్రయత్నం చేయలేదని అందుకు సంబంధించిన ప్రణాళిక కోసం నాటి ప్రభుత్వాన్ని నిలదించలేదని అన్నారు. ఉత్తర ఆదిపత్య కులాలు దక్షిణ తెలంగాణ అభివృద్ధి గురించి అధికారం లో ఉన్నప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు కపట కన్నీరు కార్చడం వృధా అని బోర్లి సురేష్ అన్నారు

# నిజామాబాద్ లో మెగా ప్రీమియర్ లీగ్ పోటీలు

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి

నిజామాబాద్ ఏప్రిల్ 10:( విజన్ ఆంధ్ర : నిజామాబాద్ జిల్లా స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో "నిజామాబాద్ ప్రీమియర్ లీగ్" జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన క్రీడా పోటీల గురించి వివరించారు. ఈ క్రీడా పోటీల ద్వారా ముఖ్యంగా యువకులకు, ప్రజలకు సైబర్ సెక్యూరిటీ , మాదక ద్రవ్యాల నిర్మూలన ట్రాఫిక్ నిబంధనల పట్ల విస్తృత అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని సిపి వెల్లడించారు. ఈ మెగా టోర్నమెంట్ నిర్వహణ కోసం సాయి చైతన్య ఎన్ ఎస్ సి చైర్మన్గా, బస్వ రెడ్డి ఎన్ఎస్ సి కన్వీనర్గా, కవిత రెడ్డి ఎన్.ఎస్.సి జనరల్ సెక్రటరీగా ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కమిటీలో జాయింట్ సెక్రటరీలుగా కే. శ్రీనివాస్ రెడ్డి (స్పోర్ట్స్), డాక్టర్ కే. శిరీష్ కుమార్ (సైబర్ సెక్యూరిటీ), రజనీకాంత్ (ఫిజికల్ సెక్యూరిటీ) ట్రెజరర్గా కే. సంతోష్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఈ క్రీడా పోటీలలో భాగంగా మొత్తం ఐదు రకాల ఆటల పోటీలను 1) వాలీబాల్, 2) బాస్కెట్ బాల్, 3) కబడ్డీ 4) యోగా 5) క్రికెట్ నిర్వహిస్తున్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ పోటీలు




నిజామాబాద్లోని డి.ఎస్.ఎ మైదానంలో జరగనున్నాయి. ఈ మూడు విభాగాలలో విజేతలకు మొదటి బహుమతిగా రూ. 20,000, రెండవ బహుమతిగా రూ. 10,000, మూడవ బహుమతిగా రూ. 5,000 అందజేయబడును. కబడ్డీ పోటీలు కేవలం పురుషులకు మాత్రమే పరిమితం. యోగా పోటీలు సుభాష్ నగర్లోని కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో నిర్వహించబడతాయి. ఇందులో అండర్-14, అండర్-18 , 18 ఏళ్లు పైబడిన బాలబాలికలకు మొత్తం 6 క్యాటగిరీలలో 18 బహుమతులు ఉంటాయి. యోగా విభాగంలో విజేతలకు మొదటి బహుమతిగా రూ. 3,000, రెండవ బహుమతిగా రూ. 2,000, మూడవ బహుమతిగా రూ. 1,000 అందజేయబడును.

క్రికెట్ పోటీలు కంటేశ్వర్లోని మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో 12 ఓవర్ల ఫార్మాట్లో హార్డ్ టెన్నిస్ బాల్తో నిర్వహించబడును. క్రికెట్ ఎంట్రీ ఫీజు రూ. 5,000 కాగా, కేవలం మొదట నమోదు చేసుకున్నటీములకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుంది. క్రికెట్ విజేతలకు భారీ స్థాయిలో మొదటి బహుమతి రూ. 1,00,000, రన్నరప్కు రూ. 50,000 నగదు బహుమతి ప్రకటించారు. క్రికెట్ క్రీడాకారులు సొంతంగా తెలుపు ప్యాంట్, తెలుపు బూట్లు తెచ్చుకోవాలి, నిర్వాహకులు కేవలం టీ-షర్టులు మాత్రమే అందిస్తారు.

ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు తేదీ 11-04-2026 నుండి తేదీ 17.04.2026 సాయంత్రం 5:00 గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. పోటీలకు సంబంధించిన డ్రా ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటలకు తీయబడునున్నారు. ఈ టోర్నమెంట్ కేవలం నిజామాబాద్ జిల్లా వాసులకు మాత్రమే అవకాశం ఉండటంతో, క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్ వెంట తీసుకురావాలి. యోగా పోటీదారులు వయస్సు ధృవీకరణ కోసం స్కూల్ బోనఫైడ్ లేదా ఎస్ఎస్ సి మెమో సమర్పించాల్సి ఉంటుందన్నారు. టోర్నమెంట్ సమన్వయకర్తలుగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బి. పవన్ కుమార్ (9701177144), కబడ్డీ కోచ్ ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. పై క్రీడల యొక్క ఇన్చార్జి పేర్లు , ఫోన్ నంబర్స్.

వాలీబాల్ - బి. మల్లేష్ గౌడ్ (9440711635).

బాస్కెట్ బాల్ -బి. నరేష్ (9440404424).

కబడ్డీ -ఎం. ప్రశాంత్ (9866770889)

యోగా - సంగీత (9848420803) గంగాధర్ (8074982200)

క్రికెట్ - సురేష్ కుమార్ -- (9849202586), విక్రమ్ ( 9493309972) లను సంప్రదించాలన్నారు.

# చిరుత పులి సంచరిస్తున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదు

అందోల్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట మండల పరిధిలో చిరుతపులి సంచారం చేస్తున్నట్లు తెలిసిన ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంగం అధ్యక్షుడు కంచరి బ్రహ్మం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ఫారెస్ట్ రేంజ్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని. పెద్ద శంకరంపేట తదితర మండలాలు చిరుత పులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు ధ్రువకరించారని, గట్టి చర్యలు చేపట్టలేదు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల గత రెండు రోజుల కింద రేగోడు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఒక లేగ దూడను పట్టుకు తిన్నట్లు ఆహా గ్రామ ప్రజల ద్వారా తెలిసింది. గత నెలలో జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదులు విభాగంలో ఇట్టి చిరుత పులిని పట్టుకొని ఎక్కడైనా దట్టమైన పెద్ద అడవిలో వదిలేయాలని, జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్ల పొలాలకు వెళ్లి రైతులు పశువుల కాపర్ లు భయాందోళనకు గురి కావడమే కాకుండా ఈరోజు ఒక మూగ జీవి బలైంది మరియు రైతుకు నష్టం జరిగింది. హా ఇట్టి విషయమై ఈరోజు కూడా జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఫోన్లో వెంటనే పులిని పట్టుకోవాలని నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. హా పులిని పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. పట్టుకోవడానికి ప్రయత్నిస్తామని సదురు అధికారి తెలపడం జరిగింది. ఫారెస్ట్ అధికారులు గట్టి చర్యలు చేపట్టకపోతే ధర్నా కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది.



# మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

## -దళిత సంఘాల మండల నాయకులు గుంతదొడ్డి వినోద్ కుమార్



అందోల్ /మెదక్ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ చౌరస్తాలో అందోల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 న శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ నందు మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అందోల్ నియోజకవర్గం దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులను స్మరిస్తూ వారి అడుగుజాడల్లో యువత ముందుకు నడవాలని, వారి మార్గదర్శకాలు అమలు చేస్తూ ముందుకు నడవాలని దళిత సంఘాల మండల నాయకులు గుంతదొడ్డి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు శంకరయ్య, మొగులయ్య, రమేష్, కరుణాకర్, దేవరాజ్, డబ్బుల రాజ్ కమల్, ప్రసాద్,ఎసయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ దత్తు రెడ్డి

## -మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబర్ రావు



అందోల్ /మెదక్ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని కొత్వన్ పల్లి లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రేగోడ్ మండల తహసీల్దార్ దత్తు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు మాట్లాడుతూ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సీతారామమ్మా,పీసీసీ మెంబెర్ మున్నూరు కిషన్, మండల మాజీ కో ఆప్షన్ చోటు మియా,ఏయంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్,మల్లేశం,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుల్జాభవాని మాతకు మంజీరా గంగాభిషేకం...

చౌటకూర్ ఏప్రిల్ 10( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండలం పెద్దారేడ్డిపేట గ్రామంలో భక్తుల పాలిట కల్పవల్లిగా వెలసిన శ్రీ తుల్జాభవాని మాత 33వ వార్షిక జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి అమ్మవారికి ఆలయ పూజారి మాత నర్సమాంబ గారి అద్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ శివారులోని సంగమేశ్వర ఆలయం నుంచి మంజీరా నది నుండి తీసుకు వచ్చిన నీటిని రాగి కలశాలతో ఏకరూప దుస్తులు దరించిన 251మంది మహిళలు తుల్జాభవాని ఆలయం వద్దకు మంగళ వాయిద్యాలతో తీసుకు వచ్చి భవాని మాతకు అభిషేకం చేశారు. గ్రామానికి చెందిన బాలికల కోలాటం,నృత్యలుఅందరిని అకట్టుకున్నాయి. ఉత్సవాలకు వచ్చికన భక్తులకు ఏలాంటి ఇబ్బంది



లేకుండా ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో సదాశివపేట ప్రముఖ వ్యపార వేత్త చిందికేరి సత్తిష్ కుమార్, రాజు పటేల్, కాంగ్రేస్ నాయకులు కుమ్మరి లింగయ్య, అలయ పూజారి పరుశురామ్, చిందం నగేష్ తదితరులు పాల్గోన్నారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

అందోల్ /మెదక్ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం తాటిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగులూరి సంగయ్య తనయుడు నూతన వదువరులను అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీర్వాదించారు. అనంతరం సింధోల్ గ్రామ అధ్యక్షులు శేఖర్ కూతురు ఆఫ్ సారి కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరం మాజీ చైర్మన్ వీరా రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్,మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు ,మాజీ సర్పంచ్ బాదనపల్లి నర్సింలు,సంగయ్య,మండల మైనార్టీ అధ్యక్షులు బాబా,గ్రామ రైబస అధ్యక్షులు నాగయ్య స్వామి,గ్రామ



అధ్యక్షులు మారుతీ రావు,రాచోటి సుభాష్,జే.రమేష్,షాదుల్,ఉపాధ్యక్షులు వీరన్న,సంజీవులు,సీనియర్ నాయకులు సకరాం రావు,సాయిలు,యువ నాయకులు సంతోష్ రావు, దిగంబర్ రావు, బీరప్ప,లాజర్,ప్రసాద్,సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

## - రేగోడు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శివకుమార్

## - ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవ పోరాటాన్ని అణిచివేయడం ప్రభుత్వ నిర్బంధమే



అందోల్ /మెదక్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన కూడా తెలంగాణ రాష్ట్ర ముదిరాజులను బీసీ-డీ-నుండి బీసీ-ఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీనివెంటనే అమలు చేసే విధంగా,18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కులస్తులకు మత్స పారిశ్రామిక సంఘంలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాన్ని కల్పించాలని కోరుతూ నేడు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రేగోడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి శివకుమార్ అన్నారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్ లకు మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజుల వర్గీకరణ మార్పుపై ఇచ్చిన హామీ కేవలం ఓట్ల కోసమేనా? రెండు ఏళ్లు దాటినా హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ముదిరాజ్ సమాజాన్ని వంచించడమే,తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న వారిని అర్ధరాత్రి నుంచి ఇళ్లల్లోనే గృహనిర్బంధం చేయడం, పొద్దున్నే పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య,తెలంగాణ రాష్టంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల మా బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోందని అన్నారు. మా ముదిరాజ్ ల తరపున ప్రభుత్వానికి హెచ్చరిక లాఠీలతోను , అరెస్టులతోను మా ఉద్యమాలను ఆపలేరు. ముదిరాజుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలంటూ డిమాండ్లు తెలిపారు. 1. బీసీ-డీ నుండి బీసీ-ఏ కి మార్చే ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రకటన చేయాలి. 2. ముదిరాజులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా కల్పించాలి. ముదిరాజుల ఆత్మగౌరవం కోసం, మా హక్కుల సాధన కోసం ఈ పోరాటం ఆగదు. ప్రభుత్వం దిగివచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు యం.రవీందర్, మాజీ సర్పంచ్ బాదనపల్లి నర్సింలు, ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పుట్టి దుర్గయ్య, రేగోడు గ్రామ అధ్యక్షుడు గొండ్ల బసవేశ్వర్, కర్ణకోటి మహేష్, భిక్కనూరు నవీన్, బోయిని సతీష్, అరవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

నకిరేకల్ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర ):రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును నకిరేకల్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా స్థానిక మైనారిటీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ పట్టణ అధ్యక్షులు మతీన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు.

లబ్ధిదారుడు చెక్కు అందుకున్న అనంతరం ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సంబంధిత నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బిసి-డి బీసీ ఏ లోకి మార్చండి




అందోల్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏ లోకి ప్రభుత్వం వెంటనే మార్చేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా అల్లాదుర్గం లో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కనకంటి భూమయ్య, ప్రధాన కార్యదర్శి బాదిన బేతయ్య లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ కులాన్ని ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అడుగుతే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ముదిరాజులను రాజకీయంగా అనుకొదొక్కాలని చూస్తే సహించేది లేదని, ముదిరాజ్ జాతి సంక్షేమం మరింత ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముదిరాజ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని , ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చాలని, బీసీ డీ నుండి బీసీ ఏ లోకి ముదిరాజులను చేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొన్నాళ్ల బుచ్చయ్య, దొంత లక్ష్మయ్య, బోయిని సత్తయ్య, కళాయి శ్రీనివాస్, ముదారి చిన్న రాములు, బోయిని బాగయ్య, కాటి లక్ష్మణ్, బోయిని బేతాయ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాలపల్లి ప్రైమరీ పాఠశాలను పునః ప్రారంభించాలి



**-జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన అజ్మీరా బాలాజీ నాయక్**

మల్హర్, ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : మండలంలోని అడ్వాలపల్లి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వెంటనే రీ ఓపెన్ చేయాలని, అలాగే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె ప్రీ ప్రైమరీ స్కూల్‌ను అక్కడే నెలకొల్పాలని బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు భూపాలపల్లిలోని విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ కో-ఆర్డినేటర్ రాజగోపాల్ కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ విద్యాసంవత్సరం నుండే తరగతులు ప్రారంభించాలని ఆయన కోరారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవకమిటీ కన్వినర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్‌ను నియమించిన ప్రభుత్వం



మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవకమిటీ కన్వినర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్ ను నియమించిన ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీ ఎం హనుమంతరావు, వైస్ చైర్మన్ లను, కన్వినర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం జీవోఆర్ 174 జారీ చేయడం జరిగింది ప్రభుత్వం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నాను 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి కన్వినర్ గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ వీ ఆర్ కృష్ణన్నకు ప్రత్యేక ధన్యవాదాలు పాదాభివందనాలు తెలియజేశారు , బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, పూలే కమిటీ చైర్మన్ వి. హెచ్ హనుమంతరావు అన్నకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు 11వ తేదీన రవీంద్ర భారతిలో మరియు జిల్లా కేంద్రాలతో పాటు మండల మరియు గ్రామ గ్రామ పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు

# అజ్మీర్ దర్గాను దర్శించుకున్న స్థానిక ముస్లిం నేతలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 10 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన స్థానిక ముస్లిం నాయకులు శుక్రవారం రోజున రాజస్థాన్ రాష్ట్రంలోని హజరత్ ఖాజ గరీబ్ నవాజ్ రహమతుల్లాలై అజ్మీర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ అయూబ్ మాట్లాడుతూ అజ్మీర్ దర్గాను దర్శించుకోవడం చాలా ఆనందం ఉందన్నారు. వారి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ప్రజలు మిత్రులు శ్రేయోభిలాషులు ఆత్మ బంధువులు వారు వారి కుటుంబ సభ్యులు, నా కుటుంబ సభ్యులు, హుస్నాబాద్ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందాలతో వారు సంకల్పించిన ప్రతి సంకల్పంలో విజయం కలగాలని వారి కుటుంబాలలో శాంతి ప్రేమ అనురాగాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థన( ఫాతేహా) నిర్వహించి చాదర్ సమర్పించినామన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అయూబ్ పాషా, మహమ్మద్ ఫసియుద్దిన్, మహమ్మద్ తాజ్ పాషా, మొహమ్మద్ సనం చిస్తి మత గురువు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



నకిరేకల్ ఏప్రిల్ 10(ఉదయం ప్రతినిధి ):రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును నకిరేకల్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా స్థానిక మైనారిటీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ పట్టణ అధ్యక్షులు మతీన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు.

లబ్ధిదారుడు చెక్కు అందుకున్న అనంతరం ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సంబంధిత నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ గౌస్‌ని సన్మానించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య



గద్వాల ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా డిసిసి ఉపాధ్యక్షులు ఎండీ గౌస్ ని ప్రకటించారు. గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య శుక్రవారం ఎండీ గౌస్ కి శాలువతో సన్మానం చేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి ఈశ్వర్, లక్ష్మన్న, రామ్ యాదవ్,సతీష్, కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటన్న,షేక్ జమాలు, కె మైబుబ్ పాషా, ఆంజనేయులు,వంట మాస్టర్ వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ 'ఆరోగ్యలక్ష్మి' చైర్‌పర్సన్‌గా కొండ సైదమ్మ ఎన్నిక



పెన్ పహాడ్, ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్-3 'ఆరోగ్యలక్ష్మి' కమిటీ చైర్‌పర్సన్‌గా కొండ సైదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంగన్‌వాడీ టీచర్ ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఊర్మిళాదేవి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహార పథకాలను పర్యవేక్షించడంలో చైర్‌పర్సన్ కీలక పాత్ర పోషించాలని కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సైదమ్మను పలువురు అభినందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలుపుతూ, కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వీరమ్మ, వివోఏ మమత, రిటైర్డ్ టీచర్ లక్ష్మి కాంతారావు, ఆయా బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన టిడిపి నేత విజయ శేఖర్ రెడ్డి



కడప, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాఎస్పీ షల్ కె నచికేత్ ను రాజంపేట నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి శుక్రవారం ఉదయం ఎస్పీ నచ్చేకేత్ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ఎస్పీతో కడప జిల్లాలో ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితులపై వారితో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది అదేవిధంగా జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని జిల్లా ఎస్పీని కొనియాడి అభినందించారు

## సుశీలమ్మ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

### - గడ్డం శ్రీనివాసరావు

చిలుకూరు ఏప్రిల్ 10(: విజన్ ఆంధ్ర) కస్తూరి సుశీలమ్మ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆమె భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖల కార్యదర్శులు ఎస్ కే సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వరావు, కస్తూరి సత్యం, వార్డు సభ్యులు కటారి అంకుల్, చేపూరు కొండలు, మల్లెపంగు ఉపేందర్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన శివంపేటలో శిలువ ఏర్పాటు



చౌటకూర్ ఏప్రిల్ 10 ( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూమిలో గ్రామంలోని ఓ వర్గానికి చెందిన యువకులు శిలువ ఏర్పాటు చేయడం వివాదస్పదమైంది. ఈ నెల 3వ తేదీన జరిగిన గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని గ్రామానికి చెందిన ఓ వర్గానికి చెందిన ప్రజలు, యువకులు సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారి పక్కన పెద్ద చెరువు శిఖం భూమిలో శిలువను పాతారు. ఈస్టర్ పండుగను సైతం అక్కడే జరుపుకున్నారు. పండుగ పూర్తయిన అనంతరం శిలువను తొలగించకుండా అలాగే ఉంచారు. దీంతో గ్రామంలోని మరో వర్గం యువకులు పెద్ద చెరువు శిఖం భూమిలో శిలువ ఏర్పాటు చేశారంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులకు ఫిర్యాదు చేశారు. నిర్ణీత గడువులోగా తొలగింపునకు ఆదేశం స్పందించిన పుల్కల్ ఎస్ఐవిశ్వజన్, తహసీల్దార్ నామాల కిష్టయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, నీటి పారుదల శాఖ ఏఈ నిశిత, సర్వేయర్ యాదయ్యలు గురువారం శిలువ పాతిన ప్రాంతాన్ని సందర్శించారు. శిలువ పాతడం వల్ల వివాస్పదమయిందని, పాతిన వ్యక్తులే తొలగించాలంటూ అధికారులు సూచించారు. అయితే, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీగోడకు అనుకుని జాతీయ రహదారి సర్వీసు రోడ్డు వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేసి, జెండా పాతరంటూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు పాతిన జెండాను కూడా తొలగించాలంటూ పట్టుబట్టారు. అదివారంలోగా శిఖం భూమిలో పాతిన శిలువ, పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన జెండాను తొలగించాలంటూ అధికారులు నిర్వాహకులకు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - మునగాల తాసిల్దార్ సరిత



మునగాల ఏప్రిల్10 (విజన్ ఆంధ్ర) ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తాసిల్దార్ సరిత పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని తాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వెంకట్రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున, మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా రైతులు నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని ఆమె సూచించారు. రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసి, తేమ శాతం నియమాలు పాటిస్తూ తీసుకువస్తే కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా వ్యవహరించేలా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎటువంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, రైతులకు ఎప్పటికప్పుడు సహాయం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాసిల్దార్ సరిత వెల్లడించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే అందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ ఇందిరా, ఎంపీఓ నరేష్, వ్యవసాయ అధికారి రాజు, సొసైటీ కార్యదర్శి ప్రవీణ్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించం: అత్తెల్లి అనంత్ రెడ్డి

### - ఖర్గే వ్యాఖ్యలపై భాజపా తీవ్ర ఆగ్రహం



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించమని, జాతీయ భావజాలాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు ఎవరినుంచైనా వస్తే భాజపా చూస్తూ ఊరుకోదు అంటూ భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి తీవ్రంగా ఖండించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన స్పందించారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సంస్థలపై ఆధారంలేని ఆరోపణలు చేయడం దురుద్దేశపూరిత చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశభక్తి సంస్థలపై ఆరోపణలు చేస్తే సహించం అని స్పష్టం చేస్తూ.. ఆర్ఎస్ఎస్ దేశభక్తి, సేవా తత్వంతో దశాబ్దాలుగా సమాజానికి సేవలందిస్తున్న సంస్థ అని తెలిపారు. అలాంటి సంస్థను రాజకీయ స్వార్థం కోసం లక్ష్యంగా చేసుకోవడం వెనుక కాంగ్రెస్ నాయకుల అసలు ఉద్దేశం స్పష్టమవుతోందని విమర్శించారు. ప్రజల మధ్య చీలికలు తెచ్చేలా, దేశ సమగ్రతను దెబ్బతీసేలా మాట్లాడడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తోందని, ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతోందని అనంతరెడ్డి తెలిపారు. దేశ ప్రజలు వాస్తవాలను గ్రహించే స్థాయిలో ఉన్నారని, ఇలాంటి ఆరోపణలను తిప్పికొడతారని చెప్పారు. ఇకపై జాతీయ భావజాలాన్ని అవమానించే విధంగా ఎవరైనా మాట్లాడితే భాజపా తరఫున తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్రపల్లి అశోక్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వద్దె గణేశ్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దుల -ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

## -పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బడి బయట విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష మాట్లాడుతూ 'ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు' అని నినాదంతో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు జయలక్ష్మి,అంగనవాడీ టీచర్లు, విద్యార్థుల, తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు గా బొమ్మ బిక్షమయ్య



చౌటుప్పల్ ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర : చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో నవయుగ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది నవయుగ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు బొమ్మ అనిల్ కుమార్,గౌరవ సలహాదారులు ఊదరి రమేష్,అధ్యక్షులుగా బొమ్మ బిక్షమయ్య,ఉపాధ్యక్షులుగా వడ్డేపల్లి రాజు,చీమకండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్,కోశాధికారి చీమర్ల లింగస్వామి,సాంస్కృతిక కార్యదర్శి వడ్డేపల్లి రామకృష్ణ,బొమ్మ యాదయ్య,కార్యవర్గ సభ్యులు బొమ్మ సాలయ్య,కుంటి గణేష్,చింతకింది రమేష్,ఏచూరి అనిల్,వడ్డేపల్లి పరమేష్,బొమ్మ మల్లేష్,బొమ్మ రాములు,బొమ్మ వంశీ,కుంటి శంకర్,బొమ్మ మల్లేష్,కుల పెద్దలు ఏచూరి నరసింహ,కుంటి పాపయ్య,కుంటి యాదయ్య,బొమ్మ యాదయ్య,బొమ్మ లక్ష్మయ్య,వడ్డేపల్లి రాములు,వడ్డేపల్లి పెంటయ్య,బొమ్మ కిష్టయ్య వీరి సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది

# న్యాయం దక్కే వరకు సమ్మె విరమించం

## ఆర్టిజన్ల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ ప్రభుత్వం మాపై మొండివైఖరి వీడనాడాలి షాద్ నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట 3 వ రోజుకు చేరుకున్న ధర్నా



షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 10 :-- ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేయాలంటూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ధర్నాలో భాగంగా... షాద్‌నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మూడవ రోజు విజయవంతంగా చేరుకుంది. న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు తమ డిమాండ్ల పై గళమెత్తారు. డివిజన్ జేఏసీ నాయకులు ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నప్పటికీ తగిన గౌరవం, భద్రత, వేతనాలు లభించడం లేదు. మా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ కార్మికులపై మొండివైఖరి వీడనాడాలని పేర్కొన్నారు. తమకు దక్కాల్సిన హక్కులను కాల రాస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థల్లో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని కార్మికులు కోరారు. అలాగే 2016కు ముందు అర్హతలతో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, 2026 పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమకు దక్కాల్సిన న్యాయం దక్కే వరకు సమ్మెను విరమించబోమని కార్మికులు తేల్చి చెప్పారుసమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.

## చింతగూడ గ్రామంలో ఆధార్ క్యాంపు మరో మూడు రోజులు పొడగింపు

జన్నారం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : చింత గూడ గ్రామంలో ఆధార్ క్యాంపు మరో మూడు రోజులు పొడగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ఆధార్ క్యాంపును శుక్రవారం రోజున జిల్లా పోస్టల్ ఆడిషినల్ సూపరిడెంట్ రామారావు సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆధార్ క్యాంపును ప్రజల స్పందన ఎక్కువ ఉండటంతో మరో మూడు రోజులు పాటు పొడగించడం జరుగుతుం దని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, గ్రామ ప్రజ లు పాల్గొన్నారు



## నేడు గాజుల రామారంలో బీజేపీ 'సంకల్ప యాత్ర'



గాజుల రామారం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు బీజేపీ" సంకల్ప యాత్ర శనివారం రెండో రోజుకు చేరుకుంది. బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో ఈ యాత్ర కొనసాగనుంది. శనివారం సాయంత్రం 6 గంటలకు గాజుల రామారం డివిజన్‌లోని బేకరీ గడ్డ నుండి యాత్ర ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని శేషగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా మహిళా సమ్మేళనం

హైదరాబాద్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) హైదరాబాద్ దోమలగూడ లోని, భరత్ స్కౌట్ అండ్ గైడ్స్ పాఠశాల ఆవరణలో మహిళా సమ్మేళనం 200మంది మహిళతో రంగ రంగ వైభవంగా అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీస్ ప్రతినిధి పి సత్యనారాయణ, పాల్గొని మాట్లాడుతూ మహిళలు,మహిళా సాధికారత, హక్కులు, లింగ సమానత్వం, సామాజికంగా, మరియు లీగల్ సర్వీస్ అథారిటీ న్యాయ సలహాలు తీసుకోవాలని పేద మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్న చిన్న విషయాలకు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఇబ్బంది పాలు కాకుండా సత్వర న్యాయం పొందాలంటే ప్రతి ఒక్కరు న్యాయ సలహాలపై అవగాహన పెంచుకోవాలని అప్సా స్వచ్ఛంద సంస్థ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు, కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మంగ కిరణ్మయి, మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య సమస్యలు వస్తే ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్య సమస్యలు వస్తే ప్రతి



ఒక్కరూ డాక్టర్ సలహాలు తీసుకొని పరిష్కరించుకోవాలని ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అన్నారు, అంగన్వాడి టీచర్ సరిత మాట్లాడుతూ అంగన్వాడీలో ఇస్తున్న బాలామృతం మరియు పాలు పండ్లు గుడ్లు తీసుకొని అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అప్స స్వచ్ఛంద సంస్థ ఎన్నో రకాలుగా మహిళలకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నదని ఈ సంస్థ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, అప్స స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్, బసవరాజ్ మాట్లాడుతూ మహిళలకు మేము ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వ కారణంగా ఉందని మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది పేద ప్రజల అభివృద్ధికి వెనకబడిన బస్తీలలో స్వచ్ఛంద సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, మాట్లాడుతూ ప్రతి మహిళా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే స్త్రీకి గౌరవం దక్కుతుంది అని మహిళలు వంటింటికే పరిమితం కాకూడదని శ్రీ శక్తి అంటే ఏంటో ఈ ప్రపంచానికి చాటి చెప్పాలని అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు అప్స స్వచ్ఛంద సంస్థ సన్మానం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అప్స స్వచ్ఛంద సంస్థ, ప్రతినిధులు రాజేశ్వరి, శ్రావణి, లావణ్య, శోభ, మల్లికా, ఇందిరా, అంగనవాడి కార్యకర్తలు మరియు ఆశ వర్కర్లు, వివిధ బస్తీలలోని మహిళలు,రోడ్నిసిటీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సమాజ సేవలో ముందుండాలి



- ధన్ పాల్ లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే...

నిజామాబాద్ ఏప్రిల్ 10 :( విజన్ ఆంధ్ర ) సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. ధన్ పాల్ లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పీఎల్ఎంఎస్ పెట్రోల్ బంక్ ఎదురుగా అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నగరవాసుల సౌకర్యార్థం అంబలి పంపిణీ చేస్తున్నామన్నారు. ఎండ దెబ్బ, వేడి నుంచి అంబలి ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. కేంద్రాన్ని గత 12 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని, నాలుగేళ్లుగా తమ ట్రస్ట్ సహకరిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఆసరాగా ఉంటుందనే ఉద్దేశ్యంతో అంబలి పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబలి కేంద్ర ప్రతినిధి పార్శి రమేష్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీ నారాయణ, బట్టు రాఘవేందర్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, మల్కాయి మహేందర్, మఠం పవన్, మల్లేష్ యాదవ్, కల్పె అర్జున చిరంజీవి, ఎర్రం ప్రభాకర్, గజవాడ ఆగమయ్య, మంచొల్ల రామస్వామి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో బిజెపి సంకల్ప యాత్రకు ప్రజల స్పందన



గడప గడపకు బిజెపి కార్యక్రమంతో ప్రజల సమస్యలపై దృష్టి, కేంద్ర పథకాలపై అవగాహన, పార్టీ బలోపేతానికి కసరత్తు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బిజెపి సంకల్ప యాత్ర", "గడప గడపకు బిజెపి" కార్యక్రమాలు ప్రజల నుంచి మంచి స్పందనను పొందుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో కైసర్ నగర్ నుంచి ఈ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరిస్తూ కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, క్యాడర్‌లో ఉత్తేజాన్ని పెంపొందించడం, కొత్త సభ్యులను చేర్చుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ బిజెపి పార్టీకి మరింత ఆదరణ తీసుకురావడమే ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, రాష్ట్ర ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బక్క శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జె.కె శేఖర్ యాదవ్, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ సుబ్బారావు పాల్గొన్నారు. అలాగే బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ నాయకులు, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా, యువ మోర్చా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, గాజులరామారం డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ యాత్ర ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తూ నియోజకవర్గంలో బిజెపి ప్రభావాన్ని విస్తరించేందుకు కృషి కొనసాగుతున్నట్లు నాయకులు తెలిపారు.

# ప్రజల పక్షాన సీపీఐ పోరాటం




-అందరికీ విద్య, వైద్యం, ఉపాధియే లక్ష్యం
-జగద్గిరిగుట్టలో 'ఇంటింటికీ సీపీఐ' కార్యక్రమం..
పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఉమామహేష్

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర); సమసమాజ స్థాపన కోసం, సామాన్యుడికి కనీస అవసరాలైన విద్య, వైద్యం, నివాసం ప్రభుత్వమే ఉచితంగా అందించే వరకు సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పేర్కొన్నారు. 'ఇంటింటికీ సీపీఐ' కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మైసమ్మ నగర్, అంజయ్య నగర్‌లలో పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటించారు.

ప్రజా సమస్యలే అజెండాగా..

ఈ సందర్భంగా ఉమామహేష్ ఇంటింటికీ తిరుగుతూ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. గత దశాబ్దాలుగా ప్రజల కోసం సీపీఐ చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని సహజ వనరులు ప్రజలందరికీ సమానంగా పంపిణీ కావాలని, అప్పుడే ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు.

రాజకీయ స్వార్థంపై ధ్వజం:

"మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి, స్వంత ఆస్తులను పెంచుకునే రాజకీయ పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడమే సీపీఐ ప్రధాన అజెండా" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే సీపీఐని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, సీపీఐ నాయకులు కృష్ణ వెంకటేష్, కొండయ్య, నర్సయ్య, సంతోష్, సత్యనారాయణ, వెంకట్ మామ, నగేష్, ఇమామ్ తదితరులు పాల్గొని ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు

- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు



నేలకొండపల్లి, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లా వ్యాప్తంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కు జిల్లా వ్యాప్తంగా, విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతీ గ్రామంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వేసవి లో తాగునీటి ఎద్దడి "రాకుండా గ్రామాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్యాస్ వినియోగదారుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. గ్యాస్ బ్లాక్ దందా ను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్, కోశాధికారి కనకపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు స్మార్ట్ మొబైల్స్ పంపిణీ




గూడూరు ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర ):ఈరోజు గూడూరు మండలంలోని అంగన్వాడి టీచర్స్ కు మొబైల్ ఫోన్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత గారు వార్డు మెంబర్లు ధారావత్ కిషన్. అధికారులు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు అంగన్వాడి అధికారులు మాట్లాడుతూ ప్రతి స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి వచ్చేటువంటి పిల్లలు డేటా అటెండెన్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం కొరకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు

# చల్లూరులో అక్రమ ఇసుక రవాణా

# ట్రాక్టర్ సీజ్

వీణవంక: విజన్ ఆంధ్ర, ఏప్రిల్ 10, వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. శుక్రవారం ఉదయం సుమారు 6:00 గంటల సమయంలో చల్లూరు గ్రామ బస్ స్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి పరిశీలించగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ నల్లవెల్లి శ్రావణ్ (37), తండ్రి సదయ్య, వృత్తి కుమ్మరి, చల్లూరు గ్రామ నివాసి కాగా, వాహన యజమాని నల్లవెల్లి సదయ్య (59), తండ్రి రాజయ్యగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్ (ఇంజిన్ నే టీ ఎస్ 02యు సి 8048, ట్రాలీ నే . టీ ఎస్ 02 యు సి 8049) ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు వీణవంక స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు.



## స్టాఫ్ నర్స్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన పేద కుసుమం శివాజీ...



విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 10) ప్రభుత్వము ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఉద్యోగాల్లో పేద కుసుమం ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన శనిగరపు జయరామయ్య కుమారుడు శివాజీ ఈ నెల 9న ప్రభుత్వం ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఉద్యోగాల్లో ఉద్యోగం సాధించాడని, శివాజీని గ్రామ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ పులి కోట ప్రేమలత రమేష్, గ్రామస్తులు అభినందించారు.

## రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణకు అందరూ భాగస్వాములు కావాలి.

-ఏ ఎం వి ఐ ఇన్స్పెక్టర్లు....

-ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం



బాన్సువాడ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర). ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, బాన్సువాడ నందు రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆన్నీ ప్రణుతి అధ్వర్యం లో జరగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ లు కె. ఉదయ్ కుమార్, కె. మధుకర్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కె. ఉదయ్ ఏ ఎం బి ఐ మాట్లాడుతూ. "నిర్లక్ష్యం కారణంగా, అవగాహన లేమి వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. 18 సం॥ల లోపు వాహనాలు నడుపవద్దని, ట్రిపుల్ రైడింగ్ లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. ఇంట్లో కుటుంబ సభ్యులతో చర్చించి రోడ్డు ప్రమాదాల పై అవగాహన పెంచి రహదారి భద్రత లో భాగస్వాములు కావాలని కోరారు". ఏ ఎన్ వి ఐ మధుకర్ మాట్లాడుతు. గుడ్ సమారిటన్ చట్టం గురించి వివరించారు. యువత మాదకద్రవ్యాల కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా వాడినట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆన్నీ ప్రణూతి కూడా పిల్లల ను అధికారులు చెప్పినటువంటి సూచనలను పాటించి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధికి రూ. 225 కోట్ల నిధుల మంజూరు

### - ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌కు సన్మానం



కాటారం, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : కాటారం డివిజన్ అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం డివిజన్ రెవెన్యూ, అటవీ, బుల్క్ భూ సమస్యలపై రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో కలిసి మండలాల వారిగా రెవెన్యూ, అటవీ భూ సమస్యలు, బుల్క్ భూ సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దుల నిర్ధారణలో స్పష్టత తీసుకురావడానికి సంయుక్త సర్వే కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వేగంగా సమస్యలను పరిష్కరించేందుకు శాఖల మధ్య సమన్వయం పెంచాలని ఆదేశించారు. భూ సంబంధిత పెండింగ్ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసును పారదర్శకంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎఫ్డిఓ సంపత్, కాటారం డివిజన్ తహసీల్దార్లు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలకు ప్రతిబింబం జర్నలిజం

నిర్మల్:ఏప్రిల్ 10:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ఒక ఆత్మీయ కార్యక్రమం జరిగింది. పాత్రికేయ రంగంలో రెండు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్ట్, ౹ఖఔజీ (×జీఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకంగారి భూమయ్యను హాస్పిటల్ అధినేత డాక్టర్ శశికాంత్ ఘనంగా సన్మానించారు.
?ఈ సందర్భంగా డాక్టర్ శశికాంత్ మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. "ప్రజల కష్టాలను, సామాన్యుల సమస్యలను ప్రభుత్వాలకు చేరవేసే వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం కలం పట్టే గొప్ప వ్యక్తులు వారు," అని ఆయన పేర్కొన్నారు.
లి?చైతన్యపరుస్తున్న ఆర్టికల్స్లి
ముఖ్యంగా వెంకంగారి భూమయ్య గారు తన రెండు దశాబ్దాల అనుభవంతో రాస్తున్న కథనాలు జిల్లాలో మంచి గుర్తింపు పొందాయని డాక్టర్ శశికాంత్ అన్నారు. వివిధ పత్రికలో వస్తున్న ఆయన ఆర్టికల్స్ కేవలం సమాచారం అందించడమే కాకుండా, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. ఒక జర్నలిస్టుగా సామాజిక బాధ్యతను భూమయ్య గారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు.



?రెండు దశాబ్దాలుగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, నిబద్ధతతో వృత్తిని కొనసాగిస్తున్న భూమయ్య గారికి ఈ సందర్భంగా డాక్టర్ శశికాంత్ శాలువా కప్పి మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డి.ఎస్. మాధు, ఇతర సిబ్బంది పాల్గొని భూమయ్య గారికి అభినందనలు తెలియజేశారు

## అక్కన్నపేట మండలంలో రైతులకు బకాయిలపై ఆందోళన

అక్కన్నపేట, ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : మండలంలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పలు ఆర్థిక సహాయాలు ఇంకా అందకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. యాసంగి రైతు భరోసా నిధులు, మెంతా తుఫాన్ నష్టపరిహార చెక్కులు, అలాగే ఖరీఫ్ మరియు రబీ సీజన్లకు సంబంధించిన సన్న వడ్ల బోనస్ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలు మరియు మెంతా తుఫాన్ కారణంగా పత్తి, మక్క, వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయి. దీంతో రైతులకు పెట్టుబడి కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి, రైతుల పాసుపుస్తకాలు మరియు బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించినప్పటికీ, నష్టపరిహారం మాత్రం ఇప్పటికీ అందలేదు.

ఇదే సమయంలో యాసంగి నాట్లు పూర్తవుతున్నప్పటికీ రైతు భరోసా నిధులు జమ కాకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు కూడా అమలు కాలేదని రైతులు పేర్కొంటున్నారు.

ఈ విషయంపై స్పందించిన అక్కన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల మొండి వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాపన్నపేట ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

పాపన్నపేట,10 ఏప్రిల్, విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పాపన్నపేట మండల ముదిరాజ్ నాయకులను శుక్రవారం పాపన్నపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ–డీ నుండి బీసీ–ఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయమన్నారు. గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ ప్రజలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్ ముదిరాజ్, పుట్టి కిరణ్ ముదిరాజ్ కుర్తివాడ, దుర్గయ్య ముదిరాజ్, దారబోయిన మల్లేశం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి:

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర): నిరుపేదలు, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ఒక వరమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు ఆయన ఎల్ఓసీ (రాజు) , సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల వివరాలు: నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ఎల్బీ నగర్‌కు చెందిన కిషోర్ కుమార్‌కు రూ. 2.50 లక్షల విలువైన ఎల్ఓసీని అందజేశారు. అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకున్న యాస్మిన్ బేగం, వక్క సునీత, అడక్కని సోని, జెషితలకు రూ. 2 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా రూ. 4.50 లక్షల విలువైన ఆర్థిక సాయాన్ని బాధితులకు అందజేసి భరోసానిచ్చారు. ప్రజాపాలనతోనే సంక్షేమం: ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటే, వారు చికిత్స చేయించుకున్న రసీదులను తమ కార్యాలయంలో



అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. పేదల పట్ల ఉదారత చూపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న సమక్షంలో టీఆర్ పి పార్టీలో చేరిన మొరుగు వీరేశ్, డాక్టర్ పి జి కె వెంకటేశ్వరరావు



అలంపూర్ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) హైదరాబాదులో టీఆర్పి పార్టీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రానికి చెందిన మొరుగు వీరేశ్, డాక్టర్ పి జి కే వెంకటేశ్వరరావు టీఆర్పి పార్టీలో చేరారు. టీఆర్పి పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మొరుగు వీరేశని జోగులాంబ గద్వాల జిల్లా పిఆర్పి పార్టీ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో పిఆర్పి పార్టీని బలోపేతం చేయాలని బీసీల రాజకీయ అధికారమే లక్ష్యంగా, రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలియజేశారు.

## కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉత్సాహంగా 'ఫ్రైడే-డ్రైడే'

## విద్యార్థులకు హెచ్‌డబ్ల్యూఓ రవీందర్ రెడ్డి దిశానిర్దేశం



చిన్నంబావి ఏప్రిల్ 10:(విజన్ఆంధ్ర ప్రతినిధి) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం లేకుండా వర్కర్లు నరేష్, గోవిందు క్లీన్ చేసి పరిశుభ్రతను చాటారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. సోమవారం జరగబోయే చివరి పరీక్షను కూడా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతితో చదువు ఆపకుండా పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంటర్ వంటి కోర్సుల్లో చేరి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రయోజకులుగా మారి అటు కుటుంబానికి, ఇటు దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా విజ్ఞానదాయక అంశాలను నేర్చుకోవాలని, చదువులో ఎటువంటి సందేహాలు ఉన్నా తీర్చడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా స్కూల్ డే సెలబ్రేషన్



### ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి

కారేపల్లి,ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) : విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని ఎంఈవో జయరాజు అన్నారు. శుక్రవారం బొక్కల తండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ విజయలక్ష్మి అధ్యక్షతన స్కూల్ డే సెలబ్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాణ్యమైన విద్యా బోధన,సకల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని,గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా గ్రామ సర్పంచ్,పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో 21 రకాల వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని,అదేవిధంగా అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు,కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శారద, పాఠశాల ఉపాధ్యాయులు వాంకుడోత్ మంగీలాల్,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రజిని కుమారి,ఉపాధ్యాయులు సుక్రు,ఎమ్మార్సీ సిబ్బంది వాంకుడుత్ మోతిలాల్,భూక్య విజయకుమార్,సి ఆర్ పి పరమేష్, రాములు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంక్షేమామే ప్రభుత్వ లక్ష్యం



వెల్దండ ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర.) : ప్రజారోగ్యంపై నిరంతరం డాక్టర్స్ పని చేస్తున్నారని గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని వెల్దండ సబ్-సెంటర్ పరిధిలో ఎన్ సి డి (అంటు వ్యాధులు కాని వ్యాధులు)స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డా॥ సింధు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు .ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన చికిత్స చేస్తారని, మందులు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాధ, పర్యవేక్షకులు మురళీ కృష్ణ, మనోజ్ కుమార్, వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్,పిల్లి దేవేందర్, ఆరోగ్య కార్యకర్త జహంగీర్ బీ,ఆశా కార్యకర్తలు యాదమ్మ,సుజాత, అనిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మనిషి నిత్యజీవితంలో ఆయుర్వేదిక్ ఔషధ పాత్ర చాలా గొప్పది...

### యోగ తప్పనిసరి చేయాలి..
### గ్రామ సర్పంచ్ రాజు..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 10) : మనిషి నిత్యజీవితంలో యోగా,ఆయుర్వేదం ప్రాచీనకాలం నుండి మన దేశం లో పూర్వీకులు పాటించి ఆరోగ్యంగా ఉన్నారని గ్రామ సర్పంచ్ పూదరి రాజు అన్నారు. శుక్రవారం జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ప్రజాపాలన 99 భాగంగా ఆయుష్ శాఖ ,మొలంగూర్ వైద్యశాల డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాజు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకొని యోగాసనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ, ఆయుర్వేదం డాక్టర్ శ్రీదేవి, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేతిపంపులకు మరమ్మతులు...



కారేపల్లి,ఏప్రిల్ 10 (విజన్ ఆంధ్ర) : వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని ప్రజలకు తాగు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి వహించి చర్యలు చేపట్టామని భాగ్యనగర్ సర్పంచ్ హీరాలాల్ అన్నారు. శుక్రవారం భాగ్యనగర్ తండాలో నీటి ఎద్దడిని గుర్తించి పైపులైన్ రిపేర్,హ్యాండ్ బోర్ రిపేర్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ హీరా లాల్ మాట్లాడుతూ..మంచినీటి బోర్ మరమ్మత్తులు చేసి గ్రామస్తులకు తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా,అదేవిధంగా ఎండాకాలం మంచినీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మంచినీటి బోర్ మరమ్మతులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాంధీ,మల్టీపర్పస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.